తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

వరంగల్ - ఆదిలాబాద్

హన్మకొండ| జనగాం |ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్

ఆదివారం
29 మార్చి 2026

పేజీలు - 8





## వేషం మార్చి.. స్టూడెంట్‌గా మారి..





- టేకుమట్లలో మహిళా ఎస్సై హల్ చల్
- ఆకతాయిల పని పట్టేందుకు కొత్త వ్యూహం
- విద్యార్థినిగా వ్యవహరించిన తీరు అద్భుతం
- చేతిలో ప్యాడ్, చుట్టూ విద్యార్థినులు
- ఎస్సై అని తెలిసి నాలుక్కరుచుకున్న స్టూడెంట్స్

జిల్లాలో పదో తరగతి పరీక్షలు జరుగుతున్నాయి. అయితే పరీక్షా కేంద్రాల వద్ద కొంతమంది అకతాయిలు విద్యార్థినిలను ఈవ్ టీజింగ్ చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఇలాంటి ఆకతాయిలను పట్టుకోవాలనే ఉద్దేశంతో ఓ మహిళ ఎస్సై వేషం మార్చి, స్టూడెంట్ గా మారింది. చేతిలో పరీక్షా ప్యాడు పట్టుకొని, విద్యార్థినీల్లో కలిసిపోయి ముచ్చట్లు పెట్టింది. మరోవైపు విద్యార్థినిలను ఎవరైనా అకతాయిలు వేధిస్తున్నారా అనేదానిపై నిఘా



పెట్టింది. ఆ తర్వాత ఎస్సై అని తెలియడంతో పలువురు స్టూడెంట్స్ నాలిక్కరుచుకున్నారు. టేకుమట్ల ఎస్ఐ గైక్వాడ్ అమూల్య ఆకతాయిలను పట్టుకునేందుకు మారువేషంలో అక్కడ వ్యవహరించిన తీరు అద్భుతం అని స్థానికులు చెప్పుకోవడం విశేషం.

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో/టేకుమట్ల, (జనంసాక్షి):


వార్త మెయిన్ 7లో




## ప్రభుత్వ అనుమతి లేకుంటే చర్యలు

- అనుమతిలేని హాస్పిటల్ మూసివేయాలని ఆదేశం
- అనుమతి లేకుండా నిర్వహిస్తే చట్టరీత్యా చర్యలు
- జిల్లా వైద్యాధికారి రవి రాథోడ్

**పెద్దవంగర, మార్చి28 (జనం సాక్షి) :** ప్రభుత్వ అనుమతి లేకుండా జిల్లాలో ప్రైవేటు ఆసుపత్రులు నిర్వహిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని జిల్లా వైద్యాధికారి రవి రాథోడ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో వారాహి హాస్పిటల్  యజమాని శ్రీనివాస్ ఏర్పాటు చేయడంతో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వారాహి హాస్పిటల్కు ఎలాంటి అనుమతులు లేవని అనుమతులు లేకుండా నిర్వహిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని.. ప్రభుత్వ అనుమతుల మేరకే హాస్పిటల్ నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా హాస్పిటల్ నిర్వహణ చేపడితే బాధ్యులపై చట్ట పరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామాల్లో ప్రభుత్వ ఆరోగ్య నిబంధనలకు లోబడి చికిత్సలు నిర్వహించాలని పేర్కొన్నారు. వైద్య నిబంధనల ప్రకారం అర్హత ఉన్న వైద్యులు మాత్రమే చికిత్స నిర్వహించాలని సూచించారు. వారాహి హాస్పిటల్ అనుమతులు వచ్చిన తర్వాతనే నిర్వహించాలని అప్పటివరకు మూసివేయాలని సూచిస్తూ స్థానిక ప్రభుత్వ వైద్యులకు ఎప్పటికప్పుడు వారాహి హాస్పిటల్ అనుమతులు వచ్చిన తర్వాతనే నిర్వహించేలా చర్యలు తీసుకునేలా పర్యవేక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ మాస్ మీడియా ప్రతినిధి ప్రసాద్ డాక్టర్ నందనాదేవి, ఏం ఎల్ హెచ్ మైపాల్, ఏఎన్ఎం హరిత పాల్గొన్నారు



## దళారీపై రైతుల ఆగ్రహం

- 60 నుండి 70 లక్షల వరకు బకాయిలు

**లక్ష్మణ చందా, మార్చి 28, (జనం సాక్షి) :** మండలంలోని చింతల్ చందా గ్రామానికి చెందిన నాందేవ్ గత కొన్ని సంవత్సరాల నుండి దళారి వ్యాపారం చేస్తున్నారు. గ్రామ రైతులు తెలిపిన వివరాల ప్రకారం గత ఖరీఫ్ సీజన్ లో 60 నుండి 70 మంది రైతులకు గాను దాదాపు 70 లక్షల రూపాయల వరకు ఇవ్వాల్సి ఉండగా ఆయన రైతులతో గతంలో ఈ విధంగా నేను వ్యాపారంలో దివాలా తీశాను. కావాలంటే నాకున్న ఆస్తిని కొంత వ్రాసి ఇస్తాను అని చెప్పడం జరిగింది. ప్రస్తుతం అతని పూర్తి ఆస్తినీ వ్రాసి ఇచ్చి అతనిపై ఎలాంటి హక్కులు లేవని రైతులు తన ఇంటి వద్ద మరియు అతని బంధువుల వద్దకు వెళ్లి అడగగా నాందేవ్ అతను మళ్లీ నాకు అడగవద్దు అని అనగా మాట మాట పెరిగి 100 నెంబర్ కి కాల్ చేయడంతో ఎస్సై శ్రావణి మరియు పోలీసులు అక్కడికి చేరుకొని సరిది చెప్పడంతో వాగ్వాదం శాంతించినట్టు ఎస్సై శ్రావణి తెలిపారు.

## మున్సిపల్ అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలి

- జిల్లా అదనపు కలెక్టర్ పి.చంద్రయ్య



**లక్షెట్టిపేట మార్చి 28 (జనం సాక్షి) :** మున్సిపల్ అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. శనివారం జిల్లాలోని లక్షెట్టిపేట మున్సిపల్ కార్యాలయ సమావేశం మందిరంలో మున్సిపల్ కమిషనర్ విజయ్ కుమార్, చైర్ పర్సన్ దొంత అంజలి, వైస్ చైర్ పర్సన్ రాజేశ్వరి లతో కలిసి బడ్జెట్ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ అభివృద్ధికి అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం స్థానిక సంస్థల అభివృద్ధికి బడ్జెట్ ప్రణాళికలు సమర్థవంతంగా రూపొందించి అమలు చేయాలని తెలిపారు. వివిధ అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాల కల్పన, పారిశుద్ధ్య నిర్వహణ, త్రాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ వంటి అంశాలపై సమీక్ష నిర్వహించి, 2025-26 ఆర్థిక సంవత్సరం సవరణ బడ్జెట్, 2026-27 సంవత్సరానికి గాను అంచనా బడ్జెట్ లను కౌన్సిల్ సభ్యుల ఆమోదంతో ప్రతిపాదిత మున్సిపల్ బడ్జెట్‌ను ఖరారు చేశారు. 2026-27 సంవత్సరానికి గాను అంచనా బడ్జెట్ 25 కోట్ల 80 లక్షల రూపాయల అంశాలకు కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారని, ఇందులో 3 కోట్ల 42 లక్షల రూపాయలు సాధారణ ఆదాయం ( గ్రాంట్లు కాకుండా), 21 కోట్ల 42 లక్షల రూపాయల గ్రాంట్లు, 90 లక్షల రూపాయల డిపాజిట్లు, అడ్వాన్సులు, 5 లక్షల 95 వేల రూపాయల నిలువ ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని మున్సిపల్ పరిధిలో పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు.

అనంతరం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలోని డంప్ యార్డ్‌లో చేపడుతున్న బయో మైనింగ్ పనులను పరిశీలించారు. పాత చెత్తను శాస్త్రీయ పద్ధతులలో వేరు చేసి, పర్యావరణానికి హాని లేకుండా నిర్వహిస్తున్న విధానం వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. బయో మైనింగ్ ప్రక్రియను వేగవంతం చేసి, పట్టణంలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు

## ఆశ వర్కర్లను ముందస్తు అరెస్ట్




**మహదేవపూర్ ,మార్చి 28 (జనంసాక్షి):** తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మహదేవపూర్ మండలానికి చెందిన ఆశ వర్కర్ల వేతన సమస్యలను అసెంబ్లీలో తీర్మానం చేయాలని చలో హైదరాబాద్ తరలి వెళ్తున్న క్రమంలో మహదేవపూర్ పోలీసులు ముందస్తు ఆశ వర్కర్లు శైలజ రుద్రా శైలజ లను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా సిఐటియు మహదేవపూర్ మండల ఇన్చార్జి కుమ్మరి రాజు. ఆశ వర్కర్లు శైలజ. రుద్రా. శైలజ మాట్లాడుతూ. ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని పెండింగ్ లో ఉన్న వేతనాలను తక్షణమే చెల్లించాలని అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశా వర్కర్లకు 18000 వేతనం నిర్ణయించి అసెంబ్లీలో తీర్మానం చేయాలని. ఆశ వర్కర్ల రెండు నెలల పెండింగ్ లో ఉన్న పారితోషికం తక్షణమే విడుదల చేయాలని పాతవి కొత్త లెప్రసి డబ్బులు ఇవ్వాలని పల్స్ పోలియో డబ్బులు ఎలక్షన్ డ్యూటీ డబ్బులు.తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఆశ వర్కర్లు శైలజ రుద్రా శైలజ లను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు.

## సీజ్ చేసిన ఇసుక వేలం



**సారంగాపూర్, (జనంసాక్షి):** సారంగాపూర్ మండలంలో పలు గ్రామపంచాయతీ పరిధిలో అక్రమంగా నిలువ చేసిన సుమారు 40 నుండి 50 ట్రాక్టర్ల(150 క్యూబిక్ మీటర్ల) ఇసుకను 31-03-2026 మంగళవారం రోజున 12 గంటలకు వేలం వేస్తున్నట్లు తాసిల్దార్ సంధ్యారాణి తెలిపారు. ఈ వేలానికి 5000 రూపాయల డిపాజిట్ చేసి వేలంలో పాల్గొనవచ్చు అని తెలిపారు. సుమారు ఒక్కో ట్రాక్టర్ ఇసుకకి 1800 రూపాయలు ఉంటుందని ఆసక్తి గలవారు తాసిల్దార్ కార్యాలయానికి వచ్చి పాల్గొనవచ్చని తెలిపారు.

## చెన్నారావుపేటలో సైడ్ డ్రైనేజీల శుభ్రత కార్యక్రమం ప్రారంభం

**చెన్నారావుపేట, (జనంసాక్షి):** గ్రామంలో సైడ్ డ్రైనేజీల శుభ్రత కార్యక్రమాన్ని సర్పంచ్ కంది శ్వేత కృష్ణ చైతన్య రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించారు. శనివారం గ్రామంలోని ప్రధాన కాలువలు, అంతర్గత డ్రైనేజీలలో పేరుకుపోయిన మురుగు నీరు, చెత్త, మట్టి వంటి అవరోధాలను పూర్తిగా తొలగించి పరిశుభ్రమైన వాతావరణం కల్పించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని శుభ్రమైన గ్రామం ఆరోగ్యకరమైన జీవనానికి మూలమని పేర్కొన్నారు. డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా పనిచేయడం ద్వారా దోమలు, దుర్వాసనలు, అంటువ్యాధులు వ్యాప్తి చెందకుండా నివారించవచ్చని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి శుభ్రత కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దొంతి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ హంస విజయరామ రాజు, మండల నాయకులు జున్ను తుల మహేందర్ రెడ్డి, గ్రామ కార్యదర్శి నర్సయ్య, వార్డ్ సభ్యులు రజిత సతీష్, రాధిక రాజు, అజ్మీర భారతి రాజు, కంకల అశ్విని రాజు, భావాని సురేందర్, వంశీ, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# ఏప్రిల్ 2న వీర హనుమాన్ విజయ యాత్ర




**వరంగల్ ఈస్ట్, (జనంసాక్షి):** హనుమత్ శక్తికి, హిందూ ఐక్యతకు ప్రతీకగా వరంగల్ మహానగరం మరోసారి కాషాయమయం కాబోతోంది. విశ్వహిందూ పరిషత్ – బజరంగ్ దళ్ వరంగల్ మహానగర్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 2, చైత్ర శుద్ధ పౌర్ణమి (గురువారం) నాడు హనుమాన్ జయంతి పురస్కరించుకుని అత్యంత వైభవంగా "వీర హనుమాన్ విజయ యాత్ర" (బైక్ ర్యాలీ) నిర్వహించబడుతుంది.ఈ కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికను, రూట్ మ్యాప్‌ను జిల్లా అధ్యక్షులు కేసిరెడ్డి జైపాల్ రెడ్డి , కార్యదర్శి ఎలగందుల రాజుగ సహా కార్యదర్శి నాగరాజు నంగునూరి శనివారం రంగసాయిపేట శ్రీ మహంకాళి దేవాలయం వద్ద జరిగిన ప్రెస్ మీట్‌లో విడుదల చేశారు.ఈ భారీ బైక్ ర్యాలీ సాయంత్రం 4:00 గంటలకు ప్రారంభమవుతుంది. రంగసాయిపేట శ్రీ మహంకాళి దేవాలయం నుండి ఉరుసు, కరీమాబాద్ శాఖరాశి కుంట అండర్ బ్రిడ్జి పోస్ట్ ఆఫీస్ కాశీబుగ్గ జంక్షన్ ఎంజీఎం జంక్షన్ అలంకార్ జంక్షన్ ములుగు రోడ్ జంక్షన్ హన్మకొండ చౌరస్తా. బాలసముద్రంలోని హైగ్రీవ చారి కాంపౌండ్ వరకు కొనసాగుతుందని తెలిపారు. ఈ హనుమాన్ విజయ యాత్ర విజయవంతం చేసేందుకు హిందూ బంధువులంతా వేలాదిగా తరలి కావాలని కోరారు. ప్రెస్ మీట్‌లో కిలానగర్ ప్రకండ అధ్యక్షులు రామ రాకేష్, కార్యదర్శి తాళ్లపల్లి రమేష్, గండి నాగరాజు,అశోక్ ఆకుతోట కిరణ్, పరమేష్, తాటిపాముల శరత్, మందాటిసందీప్ మరియు హన్మకొండ ప్రకండ అధ్యక్షులు పెండ్లి సునంద్ కుమార్, కార్యదర్శి రామకృష్ణ, సీతా వెంకటేష్, మహంకాళి గుడి కమిటీ సభ్యులు మొగులయ్య చక్రపాణి కపిల్ పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్ష కేంద్రం, అంగన్వాడి కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన : జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

**మహబూబాబాద్ బ్యూరో, (జనంసాక్షి):** శనివారం జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ చిన్న గూడూరు మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పదవ తరగతి పరీక్షల సరళిని పరిశీలించారు. మార్చి 14 తేదీ నుండి జిల్లాలోని (45) పరీక్షా కేంద్రాల ద్వారా (8157) మంది విద్యార్థిని, విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని, పరీక్షల నిర్వహణ కోసం ప్రభుత్వ సూచనల ప్రకారం ఫ్లయింగ్ స్క్వాడ్స్ (3) సిట్టింగ్ స్క్వాడ్స్ ప్రతీ కేంద్రానికి ఒక్కటి, సుమారు (528) పరీక్షల నిర్వహణ సిబ్బంది, (45) వైద్య బృందాల సిబ్బంది, అదనపు కలెక్టర్లు, జిల్లా విద్యాశాఖ అధికారులు, నిత్య పర్యవేక్షణలో ఏలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు కొనసాగడం జరుగుతుందన్నారు. చీఫ్ సూపర్డెంట్లు సీసీ కెమెరాల పర్యవేక్షణలో ప్రశ్నపత్రాల ఓపెనింగ్, క్లోజింగ్ ప్రక్రియ, విద్యాశాఖ ప్రధాన కార్యాలయం నుండి వైర్లెస్ సెట్ ద్వారా పర్యవేక్షణ సూచనలు జారీ చేస్తున్నారని, డీఈవో వి.రాజేశ్వర్, డోర్నకల్, కురవి 6 కేంద్రాలు, ఏజిసి మందుల శ్రీరాములు మహబూబాబాద్, గార్ల, బయ్యారం 6 కేంద్రాలు, ఫ్లయింగ్ స్క్వాడ్స్ (18) కేంద్రాలలో జరుగుతున్న పరీక్షల సరళని తనిఖీ చేశారనీ, నిన్నటి రోజు (8165) మంది విద్యార్థులు పరీక్షలకు హాజరై 99.89 శాతం నమోదు అయ్యిందని తెలిపారు. ఏప్రిల్ 16 వరకు జరిగే పరీక్షల నిర్వహణలో జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో నిమగ్నమై ఉందని తెలిపారు. అనంతరం అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించి, రికార్డులను హాజరు, వివరాలను, స్టాకును తనిఖీ చేశారు,పిల్లలకు పౌష్టిక ఆహారం అందిస్తూ వారికి అర్థమయ్యే విధంగా విద్యను అందించాలని సూచించారు, అంగన్వాడి కేంద్రం పరిధిలో ఉన్న శ్యామ్, మ్యామ్, పిల్లలను గమనిస్తూ ఉండాలని, బాలింతలకు, గర్భిణీలకు, చిన్నపిల్లలకు, బలవర్ధకమైన పౌష్టిక ఆహారం అందించాలని సూచించారు, అంగన్వాడీ టీచర్లు, పిల్లల హాజరు శాతం పూర్తిస్థాయిలో ఉండాలన్నారు. అన్ని విద్యాసంస్థలలో హెల్త్, ఎడ్యుకేషన్, న్యూట్రిషన్, సానిటేషన్ లపై ప్రత్యేక దృష్టి సారించాలని మండల ప్రత్యేక అధికారులకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు ఉన్నారు.



## కమ్యూనిటీ భవనానికి స్థలం కేటాయించాలి



**మంగపేట (జనంసాక్షి):** మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ వెనుక గల స్థలంలో ఆదివాసి కమ్యూనిటీ భవనం, గ్రంథాలయ భవనం కొరకు స్థలాన్ని కేటాయించాలని శనివారం తహసిల్దార్ తోట రవీందర్ కు వినతి పత్రాన్ని అందించినట్లు ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ ఆర్టీసీ బస్టాండ్ వెనుక సర్వే నెంబర్20లో గల ప్రభుత్వ స్థలంలో 10 గుంటల స్థలాన్ని కేటాయించాలని రెవెన్యూ కార్యాలయంలో తాహసిల్దార్ తోట రవీందర్ కు వినతి పత్రాన్ని అందించినట్లు ఆ సంఘం నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తుడుందెబ్బ అధికార ప్రతినిధి పొడెం బాబు, ఆదివాసి విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కబ్బాక లక్ష్మణ్, ఆదివాసీ నాయకులు అయ్యో యానయ్య, కొమరం బాలయ్య, నాగేశ్వర రావు, కురుసం రమేష్, కొమరం సారయ్య, చాద మల్లయ్య పాల్గొన్నారు.

## ఉప్పరపల్లి గుడి చైర్మెన్ వట్టె రవికిరణ్ రెడ్డికి పరామర్శ

**చెన్నారావుపేట,(జనంసాక్షి)** మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన గ్రామ గుడి చైర్మెన్ వట్టె రవికిరణ్ రెడ్డి బైక్ పై వెళుతుంటే గ్రామ శివారులో మరో బైక్ ఢీకొని కాలు విరిగింది.క్షతగాత్రుణ్ణి హుటా హుటిన నర్సంపేటలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స నిమిత్తం చేర్పించారు.విషయం తెలుసుకున్న ఉప్పరపల్లి గ్రామ ఉద్యోగ వ్యాపార వ్యవసాయదారుల సంఘం వ్యవస్థాపకులు పులి దేవేందర్ ముదిరాజ్, ఊడుగుల శ్రీనివాస్ గౌడ్ లు రవికిరణ్ ను హాస్పిటల్ లో పరామర్శించి ఆయన త్వరగా కోలుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ గ్రూప్ సభ్యులు ఊడుగుల శ్రీనివాస్ , యువకులు కోన్ రెడ్డి రాజు, రమేష్, శ్రీనివాస్, కుక్కల కుమార్, పాల్గొన్నారు.



# గూడూరును ప్రత్యేక నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలి

- గూడూరు నియోజకవర్గం కోసం సన్నాహా సమావేశం
- నియోజకవర్గ సాధన సమితి కన్వీనర్ మేరెడ్డి సురేందర్



**గూడూరు, (జనంసాక్షి):** గూడూరును ప్రత్యేక నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలనీ నియోజక వర్గ సాధన సమితి మండల కన్వీనర్ మేరెడ్డి సురేందర్ అన్నారు. శనివారం గూడూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో మేరెడ్డి సురేందర్ మాట్లాడుతూ ఢిల్లీలో జరుగుతున్న ప్రస్తుత పార్లమెంటు సమావేశంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న అసెంబ్లీ, పార్లమెంట్,డీలిమిటేషన్ (నియోజకవర్గాల పునర్విభజన) బిల్లును స్వాగతిస్తున్నామని,గూడూరు మండలం పాత తాలూకా మరియు సమితి ఉండేదని,గతంలో గూడూరు కేంద్రంగా పరిపాలన అందించిన టువంటి పేరు పొందిన ప్రాంతంగా,అన్నీ అవకాశాలు ఉన్నాయని,గూడూరుకు అన్నీ రకాల అర్హత లు ఉన్న ప్రత్యేక నియోజకవర్గం ఏర్పాటు చేయాలని అయన డిమాండ్ చేశారు.ఈ ప్రాంత ప్రజల అభివృద్ధి కోసం రానున్న రోజుల్లో... గల్లీ నుండి ఢిల్లీ వరకు అన్నీ రాజకీయ పార్టీల నాయకులు, మాజీ, ప్రస్తుత ప్రజాప్రతినిధులు కుల సంఘాలు,అన్నీ వర్గాల ప్రజల మమేకంతో ఏప్రిల్ 1న,గూడూరులో సమావేశం ఏర్పాటు చేస్తామని, అందరు సహకరించాలని, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ప్రాంత ప్రజల ఆకాంక్ష నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి,బిఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం సంపత్ రావు,మండల ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్,ఎంపిపిజి నాయకులు బందెల వీరాస్వామి,నాయకపల్లి బీజేపీ సర్పంచ్ గుండెల వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## గంగారం గ్రామపంచాయతీలో బడిబాట



**కాటారం (జనంసాక్షి) :** కాటారం మండల పరిధిలోని గంగారం గ్రామ పంచాయతీలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు గ్రామంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ప్రతి వీధిలో తిరుగుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని తల్లిదండ్రులకు తెలిపారు. ప్రైవేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు ఉపాధ్యాయ అర్హత పోటీ పరీక్ష పాసై ఉంటారని విద్యార్థులకు విద్యాబోధన సరైన విధంగా ఉంటుందని వారు తెలిపారు. ప్రతి వీధిలో ఇంటింటికి వెళ్లి విద్యార్థుల సంఖ్యలు లెక్కించారు. జూన్ మాసంలో ప్రైవేట్ పాఠశాల వెళ్తున్న విద్యార్థులను ఆ బడి మాన్పించి ఈ సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు . ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు



**పాలకుర్తి, (జనంసాక్షి):** మండలంలోని దర్దేపల్లి గ్రామ శివారులోని గూ డోల్ల గూడెంలో చెన్నూరు పశువైద్యాధికారి డాక్టర్ రమ్య ఆధ్వర్యంలో ఉచితంగా పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచు గణపురం రేణుక ప్రారంభించారు. ఈ సందర్భంగా 150 పశువులకు టీకాలు వేశామని, చెన్నూరు పశువైద్యశాల పరిధిలోని గ్రామాల్లో 88 50 పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## తాసిల్దార్‌కు వినతి పత్రం అందజేత



**చిట్యాల, మార్చి 28 (జనంసాక్షి):** ప్రతినెల 30న పౌర హక్కుల ( సివిల్ రైట్స్ డే) దినోత్సవాన్ని నిర్వహించాలని, శనివారం అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు జన్నే యుగేందర్ ఆధ్వర్యంలో శనివారం తాసిల్దార్ ఇమామ్ బాబాకు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య పాల్గొనిమాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రకారం ప్రతినెల 30న గ్రామాలలో పౌర హక్కుల దినోత్సవం సంబంధించిన అధికారులు జరుపాలని కోరారు. ఈ పౌర హక్కు దినోత్సవంలో గ్రామ సర్పంచి వార్డ్ మెంబర్లు వివిధ కులాల ప్రజలు ఇందులో పాల్గొనే విధంగా చూడాలని, సహ పంక్తి భోజనాలు ఏర్పాటు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండల ప్రచార కార్యదర్శి కట్కూరి రాజు, కార్యదర్శి దాసారపు నరేష్, అంబేద్కర్ వాదులు గురుకుంట్ల కిరణ్, గుర్రపు తిరుపతి, నేరేళ్ల రవి, పాల్గొన్నారు.

## టీబీజీకేఎస్, బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో టిబీజీకేఎస్, బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సింగరేణి కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ శనివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి, టీబీజీకెఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి లు మాట్లాడుతూ సింగరేణిలో మెడికల్ బోర్డును పునరుద్ధరించి డిపెండెంట్ కార్మికులకు ఉద్యోగాలు ఇవ్వాలని, సింగరేణికి రాష్ట్ర ప్రభుత్వం బకాయి ఉన్న 50 వేల కోట్ల రూపాయలను చెల్లించాలని డిమాండ్ చేశారు. మారు పేర్లు, విజిలెన్స్ అంశం పై ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకొని కార్మికులకు న్యాయం చేయాలని, 2025 నుండి పెండింగ్లో ఉన్న డిపెండెంట్లకు ఉద్యోగ నియామక పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలను పరిష్కరించే దిశగా బిఆర్ఎస్, టీబీజీకెఎస్ పనిచేస్తుందని వారు తెలిపారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు కలిసి సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్, బిఆర్ఎస్, యూత్ నాయకులు పాల్గొన్నారు.

## పసర పంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

**గోవిందరావుపేట (జనంసాక్షి):** మండలంలోని పసర గ్రామంలో బస్టాండ్ ఆవరణలో సర్పంచ్ సుమలత, ఉప సర్పంచ్ సంజన రెడ్డి ఎస్ఐ ఎస్.కె తాజుద్దీన్‌లు శనివారం పంచాయతీరాజ్ అండ్ గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుమలత మాట్లాడుతూ నిరంతరం అత్యంత రద్దీగా ఉండే పసర బస్టాండ్ వద్ద ప్రయాణికులకు బాటసారులకు వేసవికాలం లో దాహార్తి తీర్చేందుకు ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ప్రజలు ప్రయాణికులు వాహనదారులు పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ చలివేంద్రాన్నిసద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 10వ వార్డు సభ్యురాలు వనజ, ట్రైని ఎస్ఐ పుట్ట మధు తదితరులు పాల్గొన్నారు.



## కొన్నే గ్రామంలో ఉచిత వైద్య శిబిరం

గ్రామ సర్పంచ్ కోడూరు స్వర్ణలత శివకుమార్ గౌడ్

**బచ్చన్నపేట (జనంసాక్షి):** జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని కొన్నే గ్రామంలో నేడు ఉదయం పది గంటల నుండి ఒంటి గంట వరకు ఉచిత వైద్య శిబిరం చెరుకూరి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు అయితుందని ఈ వైద్య శిబిరంలో ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ హిమబిందు వైద్యులకు ఉచిత ఆరోగ్య పరీక్షలు చేస్తారని ఐటీ ప్రొఫెషన్ ఏర్పాటు చేయడమైనది కావున ఈ అవకాశాన్ని గ్రామస్తులు , చుట్టుపక్కల గ్రామాల ప్రజలు వినియోగించుకోవాలని గ్రామ సర్పంచ్ కోడూరు స్వర్ణత శివకుమార్ గౌడ్ తెలిపారు. వైద్య శిబిరం అనంతరం అవసరం అయినవారికి ఉచిత మందుల పంపిణీ చేస్తామని వైద్య సిబ్బంది తెలిపారు.

## అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు



**నల్లబెల్లి, మార్చ్ 28 (జనంసాక్షి):** అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు వస్తుందని కాంగ్రెస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మాలోత్ మోహన్ అన్నారు. మండలంలోని మేడపల్లి గ్రామానికి చెందిన బాదావత్ జ్యోతి, నడిగోట్టు వసంత లకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయి. ఇట్టి ఇండ్ల నిర్మాణానికి శనివారం భూమి పూజ చేసి ప్రొసీడింగ్ పత్రాలను గ్రామ పార్టీ అధ్యక్షుడు వంగర వెంకన్న, పంచాయతీ కార్యదర్శి అనిల్ వారికి అందజేశారు. ఈ సందర్భంగా మోహన్ మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు త్వరగా ఇంటి నిర్మాణాలను పూర్తిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షుడు మంద చింటూ, సీనియర్ నాయకులు కాడబోయిన సదానందం, ఆవుల ఐలయ్య, ఇట్టబోయిన రాజాలు, బాదావత్మైస, సూరయ్య పాల్గొన్నారు.

## మెడికల్ బోర్డు నిర్వహించాలి



**రామకృష్ణాపూర్, (జనంసాక్షి):** సింగరేణిలో మెడికల్ బోర్డు నిర్వహణకు యాజ మాన్యం తక్షణమే చర్యలు తీసుకోవాలని మందమర్రి ఏరియా టిబిజికెఎస్ యూనియన్ నాయకులు మేడిపల్లి సంపత్ డిమాండ్ చేశారు. ఏరియాలోని సింగరేణి ఆసుపత్రిలో కార్మికులకు అందిస్తున్న వైద్యాన్ని రోగుల నుండి తెలుసుకొని యాజమాన్యం అనుసరిస్తున్న తీరుపై నిరసన వ్యక్తం చేస్తూ ఏరియా ఆసుపత్రి డివైసిఎంఓ మధుకుమార్ కు శనివారం వినతిపత్రం అందజేశారు . సింగరేణి యాజమాన్యం, కాంగ్రెస్ ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక చర్యలకు నిరసనగా 30 వ తేదీన సింగరేణి వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని, కార్మికులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సంపత్ కోరారు. ఈ కార్యక్రమంలో ఫిట్ సెక్రటరీలు ముద్దసాని కృష్ణ, సురేష్, దగ్గీ, బిఆర్ఎస్ నాయకులు రామిడి కుమార్, జాడి శ్రీనివాస్, రవి, వినోద్, లక్ష్మీకాంత్, మహేందర్, చంద్రకిరణ్, రాజు, పాల్గొన్నారు.

## రాజీమార్గంలో పయనించి కేసులు పరిష్కారం చేసుకోవాలి

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి రమేష్ బాబు




**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**నైతిక విలువలు పాటించి రాజీమార్గంలో పయనించి కేసులు పరిష్కారం చేసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సిహెచ్ రమేష్ బాబు తెలిపారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కోర్టు ప్రాంగణాల్లో శనివారం జాతీయ లోక్ అదాలత్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ సోదరా భావంతో కలిసి మెలిసి జీవించినప్పుడు వివాదాలు తలెత్తవని, ప్రశాంతమైన జీవితాన్ని గడపవచ్చని అన్నారు. పంతాలకు పోయి కేసుల్లో ఇరికి పోలీస్ స్టేషన్లు, కోర్టుల చుట్టూ తిరిగితే నష్టమే తప్ప లాభం ఉండదని, మనశ్శాంతిని, డబ్బుని, సమయాన్ని కోల్పోవలసి వస్తుందని అన్నారు. న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జరిగే లోక్ అదాలత్ లో కేసుల్లోని ఇరువర్గాల వారి అంగీకారంతో కేసులను కొట్టివేయడం జరుగుతుందని అవకాశాన్ని వినియోగించుకోవాలని జడ్జి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి ఏ.నాగరాజ్, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్ఆర్ దిలీప్ కుమార్ నాయక్, డి.ఎస్.పి సూర్యనారాయణ, న్యాయవాదులు, సీఐలు పెద్దన కుమార్, ఎస్సై సుధాకర్, పోలీసులు, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

## సైనిక్ స్కూల్ ఫలితాల్లో సత్తా చాటిన ప్రభుత్వ పాఠశాల

### విద్యార్థి ప్రధానోపాధ్యాయులు చెరి ప్రభాకర్



**మహాముత్తారం మార్చి28 జనం సాక్షి :** ప్రభుత్వ పాఠశాల విద్యార్థి విజయానికి ప్రధానోపాధ్యాయుల కృషి వల్లనే సైనిక్ స్కూల్ ఫలితాల్లో సత్త చాటిన విద్యార్థికి పై చదువుల కోసం కృషి చేస్తాం శనివారం మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు చెందిన కట్ల శిశ్వంత్ అనే విద్యార్థి ఇటీవల విడుదలైన సైనిక్ స్కూల్ ఫలితాల్లో సత్తా చాటాడు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ మాట్లాడుతూ మండల కేంద్రానికి చెందిన కట్ల స్వప్న-రమేష్ దంపతుల కుమారుడు శిశ్వంత్ మహాముత్తారం ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి చదువుతున్నాడు. 6వ తరగతి ప్రవేశాల కొరకు రాసిన ఫలితాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడ సమీపన గల నేతాజీ సైనిక్ స్కూల్లో సీటు సాధించడం హర్షించదగ్గ విషయమని ప్రధానోపాధ్యాయులు చేరి ప్రభాకర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో క్రమశిక్షణతో కూడిన నాణ్యతమైన విద్య విద్యార్థులకు అందించడంలో ఉపాధ్యాయులు ఎంతగానో కృషి చేస్తారని తెలిపారు.ఉపాధ్యాయులు మాట్ల.. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య బోధన జరుగుతుందనడానికి నిదర్శనమే గురుకుల ఫలితాలు, సైనిక్ స్కూల్ ఫలితాలని పేర్కొన్నారు. అత్యంత ప్రతిభ కనబరిచి సీటు సాధించిన విద్యార్థి శిశ్వంత్ ను ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు అభినందించారు.

## కుబీర్ నాయబ్ తహసీల్దార్‌గా జె. గంగయ్య



కుబీర్,మార్చి28,(జనంసాక్షి): కుబీర్ మండల నాయబ్ తహసీల్దార్‌గా జె. గంగయ్య బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ విధులు నిర్వహించిన నాయబ్ తహసీల్దార్ ప్రస్తుతం డిప్యూటేషన్‌పై నిర్మల్ కలెక్టరేట్‌లో విధులు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయన స్థానంలో గంగయ్య నియమితులయ్యారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. కార్యాలయానికి వచ్చే అర్జీదారులకు త్వరితగతిన సేవలు అందేలా చూస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# భూసేకరణ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలి

### హనుమకొండ కలెక్టర్ చాహత్ బాజ్ పాయి



**హనుమకొండ ప్రతినిధి మార్చి 28, (జనం సాక్షి)** :హనుమకొండజిల్లాలో చేపట్టిన వివిధ అభివృద్ధి ప్రాజెక్టుల కోసం భూసేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అధికారులను ఆదేశించారు.శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లాలో పెండింగ్‌లో ఉన్న భూసేకరణ ప్రక్రియ, భూభారతి మరియు మీ సేవా దరఖాస్తుల పురోగతిపై ఆర్డీవోలు, తహసీల్దార్లు మరియు ఇతర అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లాకు సంబంధించిన వివిధ ప్రాజెక్టుల కోసం ఇప్పటివరకు చేపట్టిన భూసేకరణ, ఇంకా చేపట్టాల్సిన భూసేకరణ, పరిహారం చెల్లింపు, భూభారతి దరఖాస్తుల పరిష్కారం, మీ సేవా పెండింగ్ దరఖాస్తుల పురోగతిపై సంబంధిత అధికారులతో సమగ్రంగా చర్చించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూసేకరణ ప్రక్రియను మరింతవేగవంతం చేసి, వచ్చే శనివారం నాటికి పురోగతి వివరాలను సమర్పించాలని అధికారులనుఆదేశించారు సాగునీటి కాల్వల కోసం అవసరమైన భూసేకరణలో భాగంగా పెగ్ మార్కింగ్ పనులను సోమవారం నుంచి ప్రారంభించాలని సూచించారు. నగర పరిధిలో మురుగునీటి శుద్ధి కేంద్రాల (ఎస్టీపీ) ఏర్పాటు కోసం అవసరమైన భూములను గుర్తించి సేకరించాలని తెలిపారు.భూసేకరణకు సంబంధించిన ప్రాంతాలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, పూర్తి వివరాలతో నివేదికను వచ్చే శనివారం నాటికి సమర్పించాలని ఆదేశించారు. గతంలో ప్రభుత్వం సేకరించిన భూముల వివరాలను భూభారతిలో నమోదు చేయాలని సూచించారు.ఆర్వోఆర్ మరియు సీనియర్ సిటిజన్ కేసులను ప్రతి వారం పరిశీలించి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని హనుమకొండ, పరకాల ఆర్డీవోలకు ఆదేశించారు. భూభారతి, సాదా బైనామా ఫైళ్లను త్వరితగతిన పరిష్కరించాలని పేర్కొన్నారు. మీ సేవ ద్వారా వివిధ సర్టిఫికెట్ల కోసం వచ్చిన దరఖాస్తులను ఎండింగ్ లేకుండా వెంటనే పరిష్కరించాలని తహసీల్దార్లను ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, డీఆర్వో సత్యపాల్ రెడ్డి, ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కన్నం నారాయణ, భూముల కొలతల శాఖ ఏడీ జాదవ్ నూర్ సింగ్, సాగునీటిపారుదల శాఖ ఎస్ఈ సీతారామ్, ఈఈ మంగీలాల్, డీఈ చైతన్య, భూసేకరణ విభాగం సూపరింటెండెంట్ జగత్ సింగ్, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్, పెట్రోల్, డీజిల్ నిల్వలు సమృద్ధిగా ఉన్నాయి



### వినియోగదారులకు ఎలాంటి కొరత లేదు

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**జిల్లాలో గ్యాస్, పెట్రోల్, డీజిల్ నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని, వినియోగ దారులకు ఎలాంటి కొరత లేదని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలో పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఎస్పి సంకీర్త్ తో కలిసి జిల్లా ఎనర్జీ సప్లై మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్యాస్, పెట్రోల్, డీజిల్ పై పటిష్ట పర్యవేక్షణ కొనసాగాలని ఆదేశించారు. గృహ అవసరాలకు వినియోగించే సిలిండర్లు వాణిజ్య అవసరాలకు వినియోగిస్తే నిత్యావసర సరుకుల చట్టం ప్రకారం కేసులు నమోదు చేయాలని సూచించారు. జిల్లాలో మొత్తం లక్షా 20 వేల మంది గ్యాస్ వినియోగిస్తున్నారని తెలిపారు. సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలలు, ఆసుపత్రులకు యధావిధిగా గ్యాస్ సరఫరా జరుగుతుందని, ఆయా శాఖల అధికారులు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. పెట్రోల్, డీజిల్ అత్యవసర సేవలకు ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు నిల్వ ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మండలాల్లో డిటీలు, ఎస్ ఐ లు పర్యవేక్షణ చేస్తున్నారని, వాహనాలు తనిఖీ చేసి కేసులు నమోదు చేయాలని ఆర్టిఓకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో 45 రోజులు, పట్టణ ప్రాంతాల్లో 25 రోజుల బుకింగ్ సైకిల్ అమలులో ఉందని, బుకింగ్ క్రమం ప్రకారమే సిలిండర్ సరఫరా జరుగుతోందని తెలిపారు. సిలిండర్ డెలివరీ సమయంలో ఓటిపి విధానం తప్పనిసరిగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఇటీవల అమాంతం బుకింగ్‌లు పెరగడం వల్ల డిమాండ్ అధికమవుతోందని గుర్తించిన కమిటీ, ప్రజలు అవసరానికి మించి బుకింగ్ చేయకుండా, నిల్వలు చేయకుండా ఉండాలని సూచించారు. పాఠశాలలు, హాస్టళ్లలో ఎల్పీజీ వినియోగంపై వెల్ఫేర్ అధికారి, డీఈఓ పర్యవేక్షణ చేయాలని, వార్డెన్లు, హెడ్‌మాస్టర్లు సరైన వినియోగం చేపట్టాలని ఆదేశించారు. ఎక్కడైనా కొరత ఉంటే వెంటనే తెలియజేయాలని సూచించారు. బ్లాక్ మార్కెటింగ్, అనధికార రీఫిల్లింగ్ సెంటర్లు, అక్రమ నిల్వలు, విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్యాస్, పెట్రోల్, డిజిల్ నిల్వలను ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తూ, పోలీస్ శాఖతో కట్టుదిట్టమైన అమలు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు.గృహ వినియోగ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు అక్రమంగా వినియోగించడం, మళ్లింపు, నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్‌ను అరికట్టేందుకు ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి మొత్తం 19 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. హోటళ్లు, దాబాలలో అక్రమంగా వినియోగిస్తున్న సిలిండర్లను స్వాధీనం చేసుకుని, సంబంధితులపై నిత్యావసర వస్తువులు చట్టం 1955 సెక్షన్ 6ఎ కింద కేసులు నమోదు చేశామన్నారు. కమిటీ కఠినంగా వ్యవహరించాలని నిరంతర తనిఖీలు, అప్రమత్తత ప ద్వారా అక్రమాలను పూర్తిగా అరికట్టాలని సూచించారు. అధికారులు పారదర్శక సరఫరా, సమర్థవంతమైన పర్యవేక్షణ, సమయానుకూల నివేదికలు సమర్పించాలని ఆదేశించారు.ఎస్పి సంకీర్త్ మాట్లాడుతూ జిల్లాలో పెట్రోల్, డీజిల్, గ్యాస్ డీలర్లతో సమావేశం నిర్వహించామని తెలిపారు. ప్రజలు సామాజిక మాధ్యమాల్లో వచ్చే అసత్య ప్రచారాలు నమ్మి ఆందోళన చెందొద్దని సూచించారు. జిల్లాలో సరిపడా నిల్వలు ఉన్నాయని ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని అన్నారు. అసత్య ప్రచారాలపై పర్యవేక్షణ ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఎలాంటి రద్దీ లేకుండా పెట్రోల్ బంకులు, గ్యాస్ గోడోన్లు వద్ద పటిష్ట నిఘా కొనసాగుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్, డీఈఓ రాజేందర్ జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, సంక్షేమ శాఖల అధికారులు, హెచ్పీసీఎల్ సేల్స్ ఆఫీసర్ అమర్త్యదాస్ పాల్గొన్నారు.

# విజయవంతంగా జాతీయ లోక్ అదాలత్




**వరంగల్ బ్యూరో, మార్చి 28 (జనం సాక్షి)**జాతీయ వ్యాప్తంగా నిర్వహించతలపెట్టిన మొదటి జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని, వరంగల్, హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ- వరంగల్ చైర్ పర్సన్స్ బి.వి. నిర్మలా గీతాంబ, జి.యల్. శ్రీదేవి ఈ శనివారం 10 కోర్టుల భవనం, కాన్ఫరెన్స్ హాలులో "జాతీయ లోక్ అదాలత్" ను ప్రారంభించారు. ఈ జాతీయ లోక్ అదాలత్ లో వరంగల్, హన్మకొండ జిల్లాల న్యాయమూర్తులు నారాయణ బాబు, ప్రేమలత, క్షమాదేశ్ పాండే, వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయ సేవాధికార సంస్థ - కార్యదర్శులు యం.సాయి కుమార్, జి.రామలింగం మరియు ఇతర న్యాయమూర్తులు, డి.సి.పి. ధార.కవిత, వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయవాదుల సంఘం అధ్యక్షులు వలుస.సుధీర్, పులి.సత్యనారాయణ, హనుమకొండ ఇతర న్యాయవాదులు, లోక్ అదాలత్ బెంచ్ మెంబర్లు, వివిధ బ్యాంకు, ఇన్సూరెన్స్ అధికారులు మరియు కక్షిదారులు పాల్గొన్నారు. జాతీయ లోక్ అదాలత్ లో వరంగల్ జిల్లా వ్యాప్తంగా - 10 బెంచీలను వరంగల్ జిల్లాలో-08, నర్సంపేట- 02 బెంచీలను ఏర్పాటు జరిగింది. మొత్తం-1061 పెండింగ్ కేసులను పరిష్కరించడం జరిగింది. ఇందులో సివిల్ కేసులు-267, యమ్.వి.ఓ.పి. కేసులు- 34 (రూ.61,25,961/-), క్రిమినల్ కేసులు-794 మరియు బ్యాంక్ పి.ఎల్.సి. కేసులు-41, ఎలక్ట్రిసిటి పి.యల్.సి.కేసులు-230, ట్రాఫిక్ ఈ-ఛాలన్ పెట్టి కేసులు- 59,603, బి.యస్.యన్.యల్. కేసులు-10, సైబర్ క్రైమ్-13 పరిష్కరించడం జరిగింది.ఈ జాతీయ లోక్ అదాలత్ విజయవంతంగా ముగించడంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా పాల్గొన్న ప్రతి ఒక్కరికీ న్యాయసేవాధికార సంస్థ ద్వారా వరంగల్, హన్మకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# సమాజంలో విభేదాలు సృష్టించడం సరికాదు

### కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, దళిత సంఘ నాయకుడు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు

**మంగపేట మార్చి 28(జనంసాక్షి)**మండల కేంద్రంలో దశాబ్దాలుగా గిరిజనులు, గిరిజనేతరులుగా సోదరుభావంతో ఉంటుంటే కావాలనే దుర్బుద్ధితో విభేదాలు సృష్టించడం సరికాదు అని కాంగ్రెస్ పార్టీ మండల శాఖ వర్కింగ్ ప్రెసిడెంట్, దళిత సంఘా నాయకుడు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు శనివారం ఒకప్రకటనలో తెలిపారు. గొప్ప వీరయ్య ఒక ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ సమాజానికి మార్గదర్శకుడిగా నిలవాల్సిన వ్యక్తి ఇలా ప్రజలలో విభేదాలకు నాంది పలకడం ఎంతో దురదృష్టకరమని వారు అన్నారు. ఇలా విభేదాలు సృష్టించడం వలన అభివృద్ధికి కాదు అవిశ్వాసానికి దారితీస్తుందని ఇప్పటికైనా వీరయ్య తన వైఖరిని మార్చుకోవాలని తెలిపారు. అలాగే గిరిజన చట్టాల పేరుతో అక్రమ వసూలు ప్రభుత్వ భూములలో ఆక్రమణలు, అధికారులపై దౌర్జన్యాలు వంటి చర్యలు పూర్తిగా చట్ట వ్యతిరేకమని ఇలా చేయడం సమాజంలో సమంజసం కాదని ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికి హక్కులు ఉన్నట్లే బాధ్యతలు కూడా ఉంటాయని ఈ విషయాన్ని వీరయ్య గుర్తుంచుకోవాలని అన్నారు. అలాగే ఆదివాసి చట్టాలతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నటువంటి విషయాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య విమర్శిస్తే యానయ్యను గిరిజన ద్రోహి అని సంబోధించడం సరికాదని ఇప్పటికైనా వీరయ్య ఆత్మ పరిశీలన చేసుకోవడం ఎంతో అవసరమని వారు హితవు పలికారు. ఎన్టీఆర్ విగ్రహాన్ని తొలగించడంపై వీరయ్య చేసిన ప్రకటన సరైంది కాదని ఎందుకంటే ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో గిరిజనుల కొరకై వారి అభ్యున్నతికై పోరాడిన మహనీయుడని అలాంటి ఎన్టీఆర్ విగ్రహాన్ని తొలగించాలని విమర్శించడం మానుకోవాలని వారు కోరారు. ఇప్పటికైనా గిరిజనులు, గిరిజనేతరుల మధ్య విభేదాలు సృష్టించడం మానుకోవాలని లేకపోతే సమాజంలో ద్రోహులుగా మిగిలిపోతారని అన్నారు.



## ఉచితంగా కంటి పరీక్షలు మందులు కళ్లద్దాలు

### ఎస్ఐఎస్.కె తాజుద్దీన్. పసర పోలీస్ స్టేషన్

**(జనం సాక్షి). 28.03.26-గోవిందరావుపేట** మండలంలోని పసర గ్రామంలో సామ శ్రీకాంత్ రెడ్డి గార్డెన్ లో ఈనెల 30 సోమవారం నాడు నైపుణ్యం గల స్పెషలిస్ట్ నేత్ర వైద్యులచే ఉచితంగా కంటి పరీక్షలు మందులు కళ్లద్దాలు ఇవ్వబడతాయని పసర పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎస్.కె తాజుద్దీన్ అన్నారు. శనివారం ఐ క్యాంపు నిర్వహిస్తున్న ఎస్ ఎస్ గార్డెన్ ను సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ తాజుద్దీన్ మాట్లాడుతూ ప్రధానంగా రహదారి ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని డ్రైవర్లకు మరియు నిరంతరం సెల్ఫోన్లను చూస్తూ కంటి చూపు తగ్గిన వారికి ఈ క్యాంపు అనూహ్యంగా ఉపయోగపడుతుందని అన్నారు. ప్రమాదాల నివారణ కొరకు జిల్లా ఎస్ పి సుధీర్ కేక, డి.ఎస్.పి కిషోర్ సీఐ దయాకర్ ల ఆదేశానుసారం మరియు దాతల ప్రోత్సాహంతో ఈ క్యాంపును నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. మండల ప్రజలందరూ తాము కల్పిస్తున్న ఈ ఐ క్యాంపు అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని కంటి చూపును మెరుగుపరచుకొని ప్రమాదాల నివారణకు సహకరిస్తారని ఆశిస్తున్నాను అన్నారు. సమాచారం అందరికీ చేరవేసి అర్హులైన వారందరూ ఈ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. క్యాంపుకు వచ్చే వారికి భోజనం వసతి కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత



**గంగారం మార్చి 28 (జనం సాక్షి)** మహబూబాబాద్ జిల్లా ములుగు నియోజకవర్గం గంగారం మండలం పూనుగొండ్ల గ్రామానికి చెందిన పేనక నాగమ్మ భర్త పేనక రామయ్య గత నెల అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరి చికిత్స పొందారు. పేద కుటుంబానికి చెందిన వీరికి మంత్రివర్యులు దనసరి సీతక్క ఆదేశాలతో సీఎం రిలీఫ్ ఫండ్ నుండి మంజూరైన 24000 రూపాయల చెక్ ను బాధిత కుటుంబానికి ఈరోజు ఇంటి వద్ద గంగారం మండల మాజీ ఎంపీపీ సువర్ణపాక సరోజన జగ్గారావు. గంగారం మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పేనక పురుషోత్తం. మాజీ సర్పంచి చెరుకుల సార లక్ష్మి .కాంతారావు చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వడగండ్ల వానతో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం వెంటనే అందించాలి



**గోవిందరావుపేట.( జనం సాక్షి). 28.03 .26.**ఏప్రిల్2నతాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా 2025 ఏప్రిల్ 7న కురిసిన వడగండ్ల వానకు దెబ్బతిన్న రైతాంగానికి నష్టపరిహారం వెంటనే చెల్లించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ సమావేశం గుండు రామస్వామి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వెంకటరెడ్డి హాజరై మాట్లాడారు. గత రబీ సీజన్లో. 2025 ఏప్రిల్ 7న పడిన వడగండ్ల వానకు. మండలంలో వేలాది ఎకరాల పంట దెబ్బతిన్నది అంతకు ముందు మండలంలో పడిన వడగండ్ల వానకు కర్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలో వందలాది ఎకరాలు దెబ్బతిన్నవి జిల్లాలో ఏప్రిల్ మే నెలలో దాదాపు 5 వేల ఎకరాల దాకా వడగండ్ల వానకు పంట నష్టం యాభై నుంచి 80 శాతం వరకు జరిగింది రైతు సంఘం ఆందోళన ఫలితంగా అధికారులు సర్వే చేసి ప్రభుత్వానికి నివేదిక అందజేసినారు.ప్రభుత్వం కూడా పంట నష్టపోయిన రైతుల్ని ఆదుకుంటామని ఎకరాకు పదివేలు ఇస్తామని ప్రకటించి ములుగు జిల్లాకు ఐదు కోట్ల 72 లక్షలు విడుదల చేసినట్టు అధికారులు ప్రకటించి సంవత్సరం గా వస్తున్న రైతుల ఖాతాలలో జమ చేయలేదు. ఇప్పటికే రైతు సంఘం ఆధ్వర్యంలో అనేక దఫాలుగా ఆందోళ న కార్యక్రమాలు చేపట్టడం జరిగింది ప్రభుత్వానికి చీమకుట్టినట్టైనా లేదు రైతులు ఆరుగాలం కష్టపడి ఎకరాకు 30 వేల రూపాయల ఖర్చు పెట్టి పెట్టిన పెట్టుబడులు రాకుండా నష్టపోయి ఉంటే ప్రభుత్వం ఈ నిధులు పక్కదారి పట్టించి రైతులను మోసం చేస్తున్నది ప్రభుత్వం ప్రకటించిన నష్టపరిహారం ఐదు కోట్ల 72 లక్షలు వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని.

## గురుకుల డిగ్రీ కళాశాలలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం



**వరంగల్ ఈస్ట్, మార్చి 28 (జనం సాక్షి)**తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్, వరంగల్ ఈస్ట్ నందు శనివారంప్రజా పాలన ప్రగతి ప్రణాళిక నివేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు పలు అభివృద్ధి కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా సంక్షేమ అధికారి పి. అపర్ణ హాజరయ్యారు.కాలేజీ ప్రిన్సిపాల్ డా. వి. రాధిక కాలేజి విద్యార్థులుసాధించిన విజయాలు మరియు అధ్యాపకుల కృషి నిర్వహిస్తున్న అనేక కార్యక్రమాలపై సమగ్ర నివేదికను అందించారు.ఎంపీసీ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని ఎం. నందిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కళాశాలలో నిర్వహిస్తున్న కార్యక్రమాలని వివరించింది అతిథి అపర్ణ జన శిక్షణ సంస్థాన్ ఆధ్వర్యంలో వృత్తివిద్యా కోర్సులను పూర్తిచేసిన విద్యార్థులకు సర్టిఫికేట్లను అందజేసారు. మరియు నిర్మాణ్ సంస్థ నిర్వహించిన ప్లేస్ మెంట్ డ్రైవ్ లో అనేక ఉద్యోగాలు పొందిన విద్యార్థులకు అపాయింట్ మెంట్ లెటర్స్ అందజేసి విద్యార్థుల ప్రతిభని అధ్యాపకుల కృషిని ప్రిన్సిపల్ మార్గదర్శకత్వాన్ని ప్రశంసిస్తూ విద్యార్థులకు అనేక సూచనలు చేసారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులందరు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.

## పాకాల వాగు పరిసర ప్రాంత రైతులకు నీటిని విడుదల చేయాలి



**గూడూరు,మార్చి28(జనంసాక్షి ):**రబీ సీజన్ లో రైతులు పండిస్తున్న పంటలకు పాకాల వాగు నీటిని వెంటనే విడుదల చేయాలనీ మహబూబాబాద్ మాజీ ఎంపీ మాలోత్ కవిత అన్నారు.శనివారం గూడూరు మండలంలోని లక్ష్మీపురం గ్రామ సర్పంచ్ తేజావత్ శిరీష-నరేష్,తీగలవేణి మాజీ సర్పంచ్ వేం మోహన్ రెడ్డి,అజ్మీరా బిచ్చ నాయక్,బానోత్ సురేష్ పాకాల వాగు పరిసర ప్రాంతాల్లో పంటలకు నీరు అందక తమ సమస్యలను మహబూబాబాద్ మాజీ ఎంపీ మాలోత్ కవితకు విన్నవించుకున్నారు..

ఈసందర్భంగా వెంటనే స్పందించిన కవిత ఇరిగేషన్ డిఈతో ఫోన్లో మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల పరిధిలోని గోవిందాపురం,లక్ష్మీపురం,దుబ్బగూడెం,కట్టుగూడెం,రెడ్యాల గ్రామాల్లో పాకాల వాగు పరివాహక ప్రాంతాల్లో సాగు నీరు లేక పంటలు ఎండిపోతున్న తరుణంలో రైతులు తీవ్ర ఆందోళన చెందుతూ ఆవేదన వ్యక్తం చేస్తూన్నారని,గత సం,,రం పాకాల వాగు నీటితో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగలేదని,రైతుల పంటలు ఎండిపోకుండా వెంటనే నీటిని విడుదల చేయాలనీ అధికారులతో మాట్లాడినారు.వెంటనే స్పందించిన డిఈ నీటిని విడుదల చేస్తామని హామీ ఇచ్చారు.

# రాజకీయ కక్షతోనే నాపై అక్రమ కేసు...

- చెన్నారావుపేట, మాజీ ఎంపీపీ జక్క అశోక్ ఆగ్రహం..

చెన్నారావుపేట, మార్చి 28( జనం సాక్షి): రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే తనపై అక్రమ కేసు బనయించారని చెన్నారావుపేట మాజీ ఎంపీపీ జక్క అశోక్ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఆయన మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి వద్ద అనుచరుడిగా చలామణి అవుతున్న సూదిని అజయ్ రెడ్డి తన స్వార్థ ప్రయోజనాల కోసం మండలంలో చిచ్చు పెడుతున్నారని ఆరోపించారు. మండలంలోని కాంట్రాక్టు పనుల్లో తన పెత్తనం సాగించేందుకు తన రెడ్డి సమాజికవర్గానికి చెందిన ఇద్దరు లీడర్లను మండలంలో చలామణి చేయించడానికి కుట్రలో భాగంగానే తప్పుడు కేసులు బనాయిస్తున్నారన్నారు. వారిని పెద్ద నాయకులుగా



చూపించుకునేందుకు అజయ్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. ఇందులో భాగంగానే తన బందువు అయిన ఎసిపి రవీందర్ రెడ్డి, ఎస్సై రాజేష్ రెడ్డిలపై ఒత్తిడి తెచ్చి నాపై అక్రమంగా కేసు పెట్టించారని ఆవేదన వ్యక్తం చేశారు. నెల రోజుల క్రితం జల్లి గ్రామంలో కేవలం 'క్వార్టర్ మందు' కోసం జరిగిన చిన్నపాటి గొడవను అడ్డుపెట్టుకొని తనను ఇరికించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. గొడవ జరిగిన రోజు గాని విచారణ జరిగిన రోజు గాని నేను ఊర్లో లేనని బాధితులు పోలీస్ స్టేషన్ వద్ద నిరసన తెలిపిన సమయంలోనూ నేను మండల పరిధిలో లేనన్నారు. కనీసం సంబంధం లేని నన్ను రాజకీయంగా తొక్కేయాలనే కుట్రతోనే ఈ కేసులో చేర్చారని మండిపడ్డారు. సూదిని అజయ్ రెడ్డి తన అక్రమ సంపాదన కోసం ఎమ్మెల్యే మాధవరెడ్డి వద్ద ఎవరినైనా దొంగలుగా చిత్రికరిస్తారని చివరికి సొంత అన్నదమ్ములను కూడా దూరం చేయగల దుర్మార్గుడని ఘాటుగా విమర్శించారు. జల్లి గ్రామంలో భవిష్యత్తులో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా దానికి అజయ్ రెడ్డే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ విషయంలో ఏసీపీ నిష్పక్షపాతంగా విచారణ జరిపి అక్రమ కేసు నుండి తన పేరును తొలగించాలని అయన డిమాండ్ చేశారు.




## వైద్యుడిపై దాడి హేయనీయం

- నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి: ఐఎంఎ

నిర్మల్ బ్యూరో, మార్చి 28(,జనంసాక్షి) జిల్లా కేంద్రంలో పిల్లల వైద్యుడు డా. సంతోష్ రాజ్‌పై జరిగిన దాడిని ఐఎంఎ నిర్మల్ జిల్లా శాఖ తీవ్రంగా ఖండించింది. ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం రాత్రింబవళ్లు సేవలు అందిస్తున్న వైద్యులపై దాడులు చేయడం అమానవీయమని ఆవేదన వ్యక్తం చేశారు. రీయింబర్స్మెంట్ బిల్లుల విషయంలో తలెత్తిన వివాదంతో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు వైద్యులు తెలిపారు. ఆసుపత్రిలో చికిత్స పొందిన తర్వాత నిబంధనల ప్రకారం బిల్లులు ఇస్తామని, వాటిని అతిక్రమించి డిమాండ్ చేయడం సమంజసం కాదన్నారు. ఈ క్రమంలోనే ముందుగా సిబ్బందిపై, అనంతరం డా. సంతోష్ రాజ్‌పై దాడి జరిగినట్లు వివరించారు. ఈ ఘటనకు నిరసనగా ఐఎంఎ ఆధ్వర్యంలో గంటపాటు ఓపీ సేవలు నిలిపివేసి, నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా వైద్యులు ఈ ఘటనను ఖండిస్తున్నారని తెలిపారు. వైద్యులు, ఆసుపత్రులపై దాడులకు పాల్పడిన వారిపై నాన్‌బెయిలబుల్ కేసులు నమోదు చేసి కఠిన శిక్షలు విధించాలని డిమాండ్ చేశారు. పోలీసులు 24 గంటల్లో నిందితులను అరెస్టు చేస్తామని హామీ ఇవ్వడంతో తమ ఆందోళనను విరమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వైద్యుల నిరసనకు మద్దతు తెలిపిన ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు తెలిపారు.

## స్వచ్ఛందంగా నిర్మల్ బంద్ ప్రశాంతం

నిర్మల్ బ్యూరో, మార్చి28,(జనంసాక్షి) నిర్మల్‌లో హిందువులపై జరుగుతున్న వరుస దాడులకు నిరసనగా బీజేఎల్పీ నేత, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చిన బంద్ విజయవంతంగా జరిగింది. డా. సంతోష్ రాజ్‌పై జరిగిన దాడి ఘటనలో నిందితులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. బంద్‌కు స్వచ్ఛందంగా సహకరించిన పట్టణ ప్రజలకు, వ్యాపార నిర్వాహకులకు బీజేపీ సీనియర్ నాయకుడు రావుల రాంనాథ్ కృతజ్ఞతలు తెలిపారు.

## పంటలు ఎండుతున్న సాగునీరు అందించకపోవడం అన్యాయం

- దేవాదుల అధికారుల నిర్లక్ష్యంతో ఎత్తిపోతల కాలువల ఆయకట్టు రైతులకు తీవ్ర నష్టం
- ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్.
- ఏఐకేఎఫ్ ఆధ్వర్యంలో దేవాదుల ఎత్తిపోతల కాలువలను రైతుల ఎండిన పంటలను సందర్శించిన బృందం



**నర్సంపేట మార్చి 28( జనం సాక్షి ) :** ప్రభుత్వ నీటిపారుదల శాఖ అధికారుల నిర్లక్ష్యంతో దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టులో నీటి సామర్థ్యం ఉన్న క్షేత్రస్థాయిలో రైతులు వేసిన పంటలకు కాలువల ద్వారా సాగునీరు అందకపోవడంతో పంటలు ఎండిపోయి తీవ్రంగా నష్టపోతున్నారని ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్. ఆరోపించారు. తక్షణమే పంటలకు సాగునీటి ఎద్దడిని నివారించి రైతులను ఆదుకోవాలని కోరారు. అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో దేవాదుల ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీరు అందించే డి 8వ నంబర్ కాలువను మరియు ఆయకట్టు రైతుల పంటలను ప్రధానంగా వర్ధన్నపేట సంగెం పరిధిలోని చెన్నారం రామచంద్రాపురం గవిచర్ల ఆశాలపల్లి తదితర గ్రామాలను సందర్శించి రైతుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దేవాదుల ఎత్తిపోతల పథకం కింద 1,23,000 ఎకరాలకు సాగునీరు అందిస్తామని కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని ఖర్చుపెట్టి క్షేత్రస్థాయిలో పనులు పూర్తి చేయకుండా రైతులకు సాగునీరు అందించకుండా వదిలివేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. దేవాదుల ఎనిమిదో నంబరు కెనాల్ 39 తూముల ద్వారా వేలాది ఎకరాలకు సాగునీరు అందించాల్సి ఉండగా మెజారిటీ రైతులకు సాగునీరు అందడం లేదని కాలువల మెయింటెనెన్స్ సరిగా లేక చెట్లు పొదలతో పాటు పూడిక పెరిగిపోయి నీటిని వదిలిన కిందికి రావడం లేదని మరికొంత భాగం లైనింగ్ పనులు సైతం పూర్తి చేయలేదని దాంతో ఎన్నో ఆశలతో వరి మొక్కజొన్న ఇతర పంటలు వేసిన రైతులు అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి ఆరుగాలం కష్టించిన సాగునీరు అందక పంటలు ఎండిపోయి దిక్కుతోచని స్థితిలో ఉన్న దేవాదుల నీటిపారుదల శాఖ అధికారులు ప్రభుత్వ యంత్రాంగం ఏం చేస్తుందో అర్థం కావడం లేదని రైతుల ప్రయోజనాల కంటే ప్రభుత్వ యంత్రాంగ ప్రయోజనం ఏముందో తెలియటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల పంటలు ఎండిపోవడానికి అధికారుల నిర్లక్ష్యమే ప్రధాన కారణమని అన్నారు. ఇప్పటికైనా తక్షణమే స్పందించి దేవాదాల ఎత్తిపోతల సాగునీటి కాలువలను రిపేర్ చేసి ఆయకట్టు రైతులకు క్షేత్రస్థాయిలో సాగునీరు అందించే కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుసుంబా బాబురావు జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ ఇస్మాయిల్ ఎంసిపిఐ(యు) వరంగల్ డివిజన్ కార్యదర్శి మంద రవి రైతు సంఘం జిల్లా నాయకులు సోమిడి రవి శివ కుమారస్వామి మహమ్మద్ రఫీ అమ్మరాజు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి పాలకమండలి సభ్యుడిగా సురేందర్

**మంగపేట మార్చి 28(జనంసాక్షి) :** భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం పాలకమండలి సభ్యుడిగా తనను నియమించినట్లు తిమ్మంపేట గ్రామానికి చెందిన జిల్లా ప్రచార కమిటీ చైర్మన్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పూజారి సురేందర్ తెలిపారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ తనకు భద్రాద్రి దేవస్థానం పాలకమండలి సభ్యుడిగా నియామకానికి సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు దనసరి సీతక్క, పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి, కొండ సురేఖ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



**పూజారి సురేందర్ ను సన్మానించిన కాంగ్రెస్ యూత్ నాయకులు....**

భద్రాద్రి శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం పాలకమండలి సభ్యునిగా నియామకం ఆయన సందర్భంగా యూత్ కాంగ్రెస్ మండలశాఖ అధ్యక్షుడు మురుకుట్ల నరేందర్ ఆధ్వర్యంలో యూత్ నాయకులు ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు బోడ జయరాజ్, బసారికారి నాగార్జున, ఎడ్ల నరేష్, మద్దెల ప్రవీణ్, గోమాసు లక్ష్మీనారాయణ, బూర్గుల సతీష్, జాడి మురళి తదితరులు పాల్గొన్నారు.



## కొప్పుల గ్రామంలో పశువుల రక్త నమూనాల సేకరణ

**శాయంపేట, మార్చి 28 (జనం సాక్షి) :** శాయంపేట మండలంలోని కొప్పుల గ్రామంలో పశుసంవర్ధక శాఖ నిర్వహించిన పశు వైద్య శిబిరము రోగనిరోధక టీకాల కార్యక్రమంలో పశువుల నుండి రక్త నమూనాలను డాక్టర్ నాగమణి సేకరించారు. అనంతరం డాక్టర్ నాగమణి మాట్లాడుతూ.. రక్త నమూనాలు సేకరించి పరీక్షించిన అనంతరం పశువులుఎటువంటి రోగాలతో బాధపడుతున్నాయో తెలుసుకొని వాటికి సరైన చికిత్స ,టీకాలు సూచించడానికి ఉపయోగపడుతుందని అందుకే రక్త నమూనాలను సేకరించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి డాక్టర్ ,గ్రామ సర్పంచ్ మామిడి అశోక్ ,సిబ్బంది రమేష్ బాబు, రవి, సదానందం, సుదర్శన్ ,రైతులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



**గోవిందరావుపేట (జనంసాక్షి) :** మండలం పసర గ్రామానికి చెందిన అజీజ్ పాషా అన్న సాదిక్ పాషా ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందగా దిన వారాల కార్యక్రమానికి హాజరై. సాదిక్ పాషా కుటుంబానికి ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఆర్థిక సహాయాన్ని సాధిక్ పాషా కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ నాయకులు అందజేశారు. సాదిక్ పాషా కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు..

ఈ కార్యక్రమంలో గోవిందరావుపేట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లకావత్ నరసింహ నాయక్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు తాటి కృష్ణ భూక్య జంపన్న కొమరం ధనలక్ష్మి వెలిశాల స్వరూప తాటికొండ శ్రీనివాస్ తాడ్వాయి సర్పంచ్ కొట్టం ప్రవళిక. గున్ను సిద్ధంశెట్టి లక్ష్మణరావు. తుక్కాని శ్రీనివాస్ యలవర్తి శ్రీనివాసరావు. అజ్మీర సురేష్ భూక్య మోహన్ రాథోడ్ మాలోత్ గాంధీ లావుడియా వాగ. ముప్వా భాను జన్ను సుధాకర్జ.న్రాం.బాబు తదితర బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని నివాళులు అర్పించారు.

## జన గణన పటిష్టంగా చెయ్యాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి**

**హనుమకొండ ప్రతినిధి మార్చి 28 (జనం సాక్షి ) :**మే నెలలో ప్రారంభం కానున్న జన గణన ప్రక్రియను ఖచ్చితత్వంతో, సమర్థవంతంగా నిర్వహించేందుకు ఫీల్డ్ స్థాయిలో శిక్షణ పొందిన ట్రైనర్లు కీలక పాత్ర పోషించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి తెలిపారు.

హనుమకొండ కలెక్టరేట్‌లోని జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశపు హాలులో జనగణన ఫీల్డ్ ట్రైనర్లకు నిర్వహించిన మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శిక్షణ పొందుతున్న ట్రైనర్లకు జనగణన నిర్వహణలో పాటించాల్సిన విధానాలు, డేటా సేకరణలో ఖచ్చితత్వం, సమగ్రతపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ ఫీల్డ్ ట్రైనర్లు ఈ శిక్షణలో నేర్చుకున్న అంశాలపై పూర్తి పట్టు సాధించి, తమ పరిధిలోని మండలాలు, వార్డుల్లో పనిచేసే ఎన్యుమరేటర్లకు స్పష్టమైన అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి ఇంటిని కవర్ చేస్తూ, సరైన సమాచారాన్ని సేకరించడం ద్వారా జనగణనను విజయవంతం చేయాలని అన్నారు.